## 16 నుంచి పద్మారావుగౌడ్ ప్రచారం ప్రారంభం

సికింద్రాబాద్,అక్టోబర్ 12: ఈనెల 16 సోమవారం నుంచి డిప్యూటీ స్పీకర్,సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావుగౌడ్ ప్రచారం ప్రారంభం అవుతుందని ఆయన కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని పార్సిగుట్ట నుంచి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు.బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. పార్సిగుట్ట మూన్ రాక్ నుంచి ఉదయం 10 గంటలకు ఎన్నికల ప్రచార పాదయాత్రను ప్రారంభిస్తారు.ఈ పాదయాత్ర కార్యక్రమానికి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ఈఓగా అరుణ కుమారి పదవీ బాధ్యతలు స్వీకరణ



సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ఈఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆలయ ఈఓ అరుణ కుమారిని శాలువాతో సత్కరిస్తున్న ఆలయ చైర్మన్ సి. సంతోష్ యాదవ్, పాలక మండలి సభ్యులు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 12: వెస్ట్ మారేడ్‌పల్లిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ఈఓ అరుణ కుమారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ సి. సంతోష్ యాదవ్, పాలక మండలి సభ్యులు వేణుగోపాల చారి, నాగేందర్ యాదవ్, భాస్కర్, చొల్లేటి రమేష్, నర్సింగ్ రావు, కె. పద్మజాలు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఈఓ అరుణకుమారి ని పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈఓ అరుణ కుమారి మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధికి తన వంతు వంతు కృషి చేస్తానన్నారు.

## 15 నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు



బొల్లారం,అక్టోబర్ 12: కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు బొల్లారం తోట ముత్యాలమ్మ దేవాలయంలో దసరా పండుగను పురస్కరించుకొని ఈనెల 15 నుంచి దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మహేశ్ తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో రోజుకు ఒక అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని పేర్కొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు

గోల్నాక, అక్టోబర్ 12 : స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గురువారం మున్సిపల్ కాలనీ, ఆకాశ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కలుషిత మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 'కాప్రా చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి'

కాప్రా, అక్టోబర్ 12: కాప్రా పరిధిలోని కాలనీల ప్రతినిధుల సర్వసభ్య సమావేశం కాప్రా డివిజన్ ఆదిత్యనగర్ కాలనీ పార్కులో జరిగింది. ఈ సందర్భంగా కాప్రా పరిధిలో పలు కాలనీల్లో నెలకొన్న ట్రాఫిక్, ఇతర సమస్యలతో పాటు కాప్రా చెరువు పరిరక్షణకు తీసుకోవల్సిన చర్యలపై ప్రతినిధులు చర్చించారు.

# ఆశీర్వదించి గెలిపించండి

బొల్లారం,అక్టోబర్ 12: కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు నివేదిత కోరారు.గురువారం ఏడో వార్డు పరిధి ఇన్‌ఫాంట్ జీసస్ కాలనీలో బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యాంకుమార్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ మేరకు స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సీఎం కేసీఆర్ సహకారంతో కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తేజ్ పాల్,యశ్వంత్ కుమార్,రాజిరెడ్డి,వేణు గోపాల్,విజయ్,ఉమేష్,విశ్వనాథ్, గోపి, శేఖర్,మధు,లల్లూరామ్,మేటట,వీరమణి,సంధ్య,వనజ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి కరపత్రం అందించి సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకురాలు నివేదిత,బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యాం కుమార్







## బతుకమ్మ సంబురాలు

అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను స్కూల్ విద్యార్థులు ఎంతో అట్టహాసంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – అడ్డగుట్ట, అక్టోబర్ 12

బొల్లారం రిసాల బజార్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. –బొల్లారం,అక్టోబర్ 12:



తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగు బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. దానిలో భాగంగా గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో లేడీస్ హాస్టల్ ఎదురుగా బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు. –ఉస్మానియ వర్సిటీ, అక్టోబర్ 12

## పెరిగిన జవాబు దారీతనం

### ఆర్టీఐ మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు

ఖైరతాబాద్, అక్టోబర్ 12 : అధికారులు, ప్రజలకు మధ్య వారిధిగా సమాచార హక్కు చట్టం పనిచేస్తుందని సమాచార హక్కు ఉభయ రాష్ట్రాల మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రమంజిల్‌లోని యూత్ ఫర్ యాంటి కరప్షన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాచార హక్కు చట్టం వచ్చిన తర్వాతే జవాబుదారితనం పెరిగిందన్నారు. యూత్ ఫర్ యాంటి కరప్షన్ అధ్యక్షులు పల్నాటి రాజేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యవర్గ సభ్యులు కోమటి రమేశ్ బాబు, బత్తిని రాజేశ్, సత్తార్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వర్లు





**బతుకమ్మ సంబురాలు:** జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ రౌండ్ టేబుల్ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు గురువారం కనుల పండువగా జరుపుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన విద్యార్థులతో పాటు టీచర్లు ఉత్సాహంగా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ వేడుకల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడం కోసం ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. –బంజారాహిల్స్,అక్టోబర్ 12